# “ఆ వాక్యము శరీరధారియై”

# (1:14-18)

“ఆక్సిమోరన్” (విరోధోక్త్యలంకారం) అనేది పరస్పర విరుద్ధ భావాలుగల రెండు పదాల కలయికయై ఉంది. Oxymoron అనేది “పదునైన/మందమైన” అనే అర్థమిచ్చు నట్టి రెండు గ్రీకు పదములైయుంది. ఈలాటి భాషా రూపంలో “చేదైన తీపితనం,” “ఏనుగు - ఎలుక” “క్రూరత్వం దయ” అనేవి కొన్ని ఉదాహరణలు.

ఈ వింతైన నిర్మాణమే యోహాను 1:14-18కి ఆధారమైయుంది. యోహాను సువార్తలోని తొలి పదమూడు వచనాలలో, “ఆదియందు,” “దేవుని యొద్ద,” “దేవుడై” యున్న వాక్యాన్ని (లోగోస్‌ను) యోహాను పరిచయం చేశాడు. ఆ (క్లెయిమ్స్) చెప్పుకొనడాలు ఎంత గంభీరంగా లేక ధైర్యంగా ఉన్నాయంటే, వాస్తవంగా వాటిని అంగీకరించడంలో ఎక్కువ సమస్య ఉండదు. ఎందుకంటె దేవుని గూర్చి గంభీరమైన విషయాలను వినడానికి మనం అలవాటు పడ్డాం గదా! యోహాను 1:14లో ప్రవేశపెట్టబడిన “సమస్య” దేవుడు శరీరధారి అయ్యాడనేదే. యేసు అంటే ఎవరో అర్థం చేసికొనడానికి ఆరంభమైనది దేవుడు/శరీరము అనేదే - దాన్ని చెప్పడానికి చాలా దూరం పోనక్కరలేదు - పదునైన/మందమైనలాటిది.

## ఆయన శరీరధారియయ్యాడు

“ఆ వాక్యము శరీరధారియై ...” (1:14). యేసు ఆదియందున్న దైవికమైన వాక్యము గాను, సమస్తమును సృజించినవానిగాను పరిచయం చేసిన తరువాత, ఆ వాక్యము శరీరధారియైయిందని యోహాను 1:14 దిగ్భ్రమ కలిగించేలా చెప్పుకుంది. “మాంసం” అని యేసును వర్ణించడంలో, మొండిదిగా, భూ సంబంధంగా, మోటైన, దాదాపుగా అనాగరికమైన భాష ఉపయోగించినట్టుంది. యేసు 50 శాతం దైవం, 50 శాతం నరుడు అనకుండ, ఆయన 100 పాళ్లు నరుడని చెప్పే యోహాను యొక్క విధానమది. యేసు మానవత్వాన్ని సంపూర్ణంగా అనుభవించాడు. ఆయన మానవ శిశువుగా జన్మించి, సంపూర్ణమైన పురుషుడుగా ఎదిగాడు. ఆయనకు ఆకలి, దప్పిక, బాధ, లైంగిక వాంఛ, కోపము, వేదన అనుభవించడం తెలుసు. యేసు సంపూర్ణ మానవుడు అని చెప్పడంలో, ఏ విధమైన అగౌరవం ఉన్నట్టు ఎప్పుడూ కన్పించలేదు. ఉదాహరణకు, ఊయల దృశ్యాన్ని చిత్ర లేఖనంలో నీవు చూచినప్పుడు, మరియ, యోసేపు, బాలుడైన యేసు పొత్తిగుడ్డలతో చిత్రింపబడగా, అవి శుచియౌతాయని నీ మనస్సుకు ఎప్పుడైనా తట్టిందా? ఒకవేళ అవి నీకు అసహ్యంగా ఉన్నట్టు తోచినట్టయినా, “శరీరమనే” పదంలో యిదంతా, దీనికంటె

యింకా ఎక్కువే గుప్తమైయుంది.

ఉదాహరణకు, యేసు నిజంగా శోధింపబడ్డాడని నీవు నమ్ముతున్నావా? యేసు తప్పు చేయాలని ఎప్పుడైనా కోరియుంటాడా? దానిని గూర్చి ఒక్క క్షణం ఆలోచించి చూడు. "ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును" అని యాకోబు అన్నాడు (యాకోబు 1:14, 15). ప్రభువైన యేసు ఎన్నడైనా "తన స్వకీయమైన దురాశచేత" ఈడ్వబడ్డాడా? మన ప్రధానయాజకుడైన యేసు "మనవలె అన్ని విధములుగా శోధింపబడినను పాపము లేనివాడుగా" ఉన్నట్టు హెబ్రీయులకు వ్రాసిన రచయిత చెప్పాడు (హెబ్రీ. 4:15). అయినా, "పాప రహితుడైన క్రీస్తు ఎన్నడైనా తప్పు చేయగోరాడా?" అనే మన ప్రశ్న యింకను నిలిచేయుంది. దీనికి లేఖనముల యొక్క జవాబు ప్రతిధ్వనించే "అవును!" అని నేను నమ్ముతాను. ఉదాహరణకు, ఆయన అప్పగింపబడబోయే రాత్రి యేసు గెత్సేమనే తోటలో ఏమి చేయాలని కోరాడు? "తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి (తొలగించుటకు) నీ చిత్తమైతే తొలగించుము; అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక" అని ప్రార్థించాడు (లూకా 22:42). తండ్రియొక్క చిత్తంగాక వేరొకటి చేయాలని యేసు కోరినట్టు అది సూచించడం లేదా? అంతకంటె ఎక్కువగా ఆయన తండ్రియొక్క చిత్తం చేయగోరినందులకు మనం కృతజ్ఞులమై ఉండవచ్చు. అయితే, యేసు శరీరధారియయ్యాడన్న వాస్తవాన్ని మనం అలక్ష్యం చేయకూడదు. "శరీరం" యొక్క శోధనలన్నింటితో ఆయన పోరాడినట్టు మరచిపోకూడదు.

దీన్ని అంగీకరించడం కష్టంగా మనకు తోచవచ్చు ఎందుకంటే, యేసును గూర్చి మనం ఎక్కువగా "ప్రభువని, యజమానుడని" వింటూ ఉంటాం. నేడు ఆయనను పూర్ణమైన నరుడుగా చూడ ప్రయత్నించడం వింతగాను, లేక దేవదూషణగాను కూడా ఉండవచ్చు. 1970లో కొన్ని సంవత్సరాలుగా నడిచిన "ది వాల్టన్స్" T.V. ప్రోగ్రాంలో ఈ సమస్య ఉదహరింపబడినట్టు నాకు జ్ఞాపకం ఉంది. ఆ కథలో జాన్ బాయ్ వాల్టన్ అనే జ్యేష్ఠ కుమారుడు ప్రేమలో పడతాడు. తన హృదయాన్ని వశపరచుకొన్న ఒక యువతిని అతడు కలిసికొన్నాడు. సంపూర్ణమైన ఉత్సాహముతోను, దానంతటితో పాటు దిక్కుతోచని స్థితిలో, జాన్ బాయ్ చిన్న సలహా కొరకు తన తండ్రి వద్దకు వెళ్లతాడు. "నాయనా, నీవు ఎప్పుడైనా ప్రేమలో పడ్డావా?" అని అతడు తన తండ్రిని అడిగాడు. అతని తండ్రి తన పనిలోనుండి పైకి చూచి, పండ్లు కన్పించేలా నవ్వి, "ఇంకా పడే ఉన్నా!" అని అన్నాడు. దానితో జాన్ బాయ్ యింకా తారుమారైపోయినవాడై, ఆ ప్రశ్నను మరల అడుగ ప్రయత్నించాడు. "లేదు, అంటే, ఒక ఆడపడుచుతో." "నా కుమారుడా, ఆ ప్రశ్నను మీ తల్లి అభినందిస్తుందన్న నిశ్చయత నాకు లేదు" అని అతని తండ్రి బదులిచ్చాడు!

తమ తల్లి ఒక ఆడదని, తమ తండ్రి ఒక మగాడని ఆలోచించడం పిల్లలకు కష్టమైయుండవచ్చు. ఎందుకంటే వారి పిల్లలకు వారు ఎల్లప్పుడు తల్లిదండ్రులవలె, అవసరతలను తీర్చేవారివలె, కథానాయకులవలె, మరియు యజమానులవలెనే కన్పిస్తారు. ప్రేమలో పడ్డట్టు, ఆడ, మగ అనే జాతులు ఒకరితో ఒకరు సంబంధం కలిగించుకొన

నేర్చుకొనడం ఊహాతీతం! అదే విధంగా, యేసు యొక్క మానవత్వాన్ని అంగీకరించడం, "ఆ వాక్యము శరీరధారియై" అనే వాస్తవాన్ని అభినందించడం క్రైస్తవులకు తరచుగా కష్టతరమై ఉంటుంది!

## ఆయన తన గుడారాన్ని వేసికొన్నాడు

శరీరధారియైన ఆ వాక్యము "మన మధ్య నివసించెను" అని చెప్పినప్పుడు యోహాను యొక్క భాష యింకా ధైర్యంగా మారింది (1:14). "నివసించెను" అనే పదం "బస చేయుట" లేక తన "గుడారమును వేసికొనుట" అనే అక్షరార్థం కలిగియుంది. ఒకరు నీ యిరుగు పొరుగుకు వచ్చి మీ మధ్య ఒక నివాసాన్ని తీసికొన్నాడనే భావనను అది వ్యక్తపరుస్తుంది. ప్రభువైన యేసు చేసింది అదే! ఏదో ఒక చిన్న దర్శనం చేయడానికి రాలేదు. ఆయన దిగివచ్చాడు, తన చిరునామాను "భూలోకానికి" మార్చుకున్నాడు. మానవ జాతికి ఆయన ప్రసాదించిన అతి శ్రేష్ఠమైన బహుమానాల్లో ఆయన మన మధ్య నివసించడం ఒకటి.

యేసు "మన మధ్య నివసించడానికి" అరుదెంచెననే వాస్తవంలోని ప్రాముఖ్యత, పారసీక దేశపు రాజును గూర్చిన ప్రాచీన గాథచే ఉదహరించబడింది. షా అబ్బస్ అనే మంచి రాజు తన ప్రజలను బహుగా ప్రేమించినవాడు. వారిని బాగా అర్థం చేసికొనడానికిగాను, అతడు ఒక సామాన్యుడుగా మారువేషం ధరించి, ప్రజలు వచ్చి వెళ్లే బహిరంగ స్థలాలకు వెళ్లుతుండేవాడు. ఒకనాడు బహిరంగపు స్నానవాటికను సందర్శిస్తూ ఒక ద్వారం గుండా అతడు వెళ్లాడు. అది అతన్ని భూమి క్రింద గదికి నడిపించింది. స్నానవాటికను వేడిగా ఉంచడానికి పొయ్యిలను మండించే పేదవాని ప్రక్కనే అతడు కూర్చున్నాడట. అక్కడ ఒంటరిగా ఉన్న కూలివానితో రాజు మెల్లగా స్నేహం పెట్టుకున్నాడట. అతడు కూడా ఆ స్నేహాన్ని ఆహ్వానించాడు. తన క్రొత్త స్నేహితునికి రాజు యొక్క గురుతు తెలియదు. ఆ మంటను మండించేవాని యొద్దకు రాజు మారువేషంలోనే మరల మరల వచ్చేవాడు. భోజన సమయం వచ్చినప్పుడు ఆ గ్రామీణవాసి రాజుతో ఆ కొద్ది భోజనమే పంచుకునేవాడు. ఎట్టకేలకు, రాజు తన నిజ స్వరూపాన్ని అతనికి బయలుపరచాడు. గత అనుభవాన్ని ఆధారం చేసికొని, ఏదేని ఒక ప్రత్యేకమైన బహుమానాన్ని లేక ఉపకారాన్ని ఆ మంటవేసేవాడు కోరుతాడేమోనని షా అబ్బస్ ఎదురు చూచాడు. దానికి బదులు, ఆ కూలివాడు తన దిగ్భ్రమనుండి తేరుకొనినప్పుడు, అతడు రాజును వేడుకొన్నది ధనాన్నో, ఉపకారాలనో కాదు. అతడు కేవలం యిలా అన్నాడట:

> నాతో ఈ చీకటి స్థలంలో కూర్చుండి, నా ముతకైన తిండిని తినడానికిని, నా హృదయం ఉల్లసిస్తుందో దుఃఖిస్తుందో కనిపెట్టడానికిని తమరు తమ రాజ భవనాన్ని మహిమను విడిచారు. ఇతరులకు ఐశ్వర్యంతో కూడిన తమరి బహుమానాలను ప్రసాదించవచ్చు కాని నాకైతే తమ్మును తామే యిచ్చుకున్నారు. తమరి స్నేహమనే వరాన్ని నా యొద్దనుండి ఎన్నడూ తొలిగింపబడకుండ నాతోనే ఉండేలా ప్రార్థించ ప్రసాదించండి.[1]

## ఆయన మహిమను కనుగొంటిమి

ప్రభువైన యేసు శరీరధారియై మన మధ్య నివసించడం మాత్రమే గాక, ఆయనను కనుగొని ఆయన జీవితాన్ని గమనించడానికి అవకాశాన్ని ప్రసాదించాడు! దీనిని యోహాను 1:14లో యిలా వ్యక్తపరచింది: "... తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె (కృపా సత్య సంపూర్ణతతో) మనము ఆయన మహిమను కనుగొంటిమి." "మహిమ" అనే పదం లేఖనాల్లో అధికమైన భావంతో కూడినదైయుంది. "మహిమ" అనేది పాత నిబంధనలో ఎలా ఉపయోగింపబడిందో ఈ క్రింది రెండు లేఖన భాగాలు ఉదహరిస్తాయి. ఇశ్రాయేలీయులు అరణ్య ప్రయాణ కాలంనుండి తీయబడింది:

> అప్పుడు మేఘము ప్రత్యక్షపు గుడారమును కమ్మగా యెహోవా తేజస్సు మందిరమును నింపెను. ఆ మేఘము మందిరముమీద నిలుచుటచేత మందిరము యెహోవా తేజస్సుతో నిండెను గనుక మోషే ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్లలేకుండెను (నిర్గమ. 40:34, 35).

రెండవ లేఖన భాగం సొలొమోను దేవాలయ నిర్మాణము దాని ప్రతిష్ఠతకు సంబంధించిన దానినుండి తీయబడింది:

> యాజకులు పరిశుద్ధస్థలము నుండి బయటికి వచ్చినప్పుడు మేఘము యెహోవా మందిరమును నింపెను. కాబట్టి యెహోవా తేజోమహిమ యెహోవా మందిరములో నిండుకొనగా ఆ మేఘమున్న హేతువుచేత యాజకులు సేవచేయుటకు నిలువలేక పోయిరి (1 రాజులు 8:10, 11).

రెండు లేఖన భాగాలు కూడా "దేవుని ప్రసన్నతను" వ్యక్తపరచే విధానంగా "మహిమ" అనేది ప్రదర్శింపబడింది. ఎక్కడైన దేవుని మహిమ ఉందని చెప్పితే, అక్కడ దేవుడు ఉన్నాడని చెప్పినట్టు "మానవుని అనుభవానికి అందుబాటులో ఉండే విధంగా, దేవుని ఉనికి స్వభావము, మరియు ప్రసన్నత యొక్క ప్రత్యక్షత" అని "మహిమను" సి. హెచ్. డాడ్డ్ నిర్వచించాడు.[2] అందువలన, యేసు అని పేరు పెట్టబడిన నరునిలో దేవుని ప్రసన్నతను మానవ జాతి చూడగలరు అని యోహాను చెప్తున్నాడు! ఏ సువార్త రచనలో తాను యేసు యొక్క జీవితాన్ని గూర్చి చెప్పబూనాడో, దాని ఆరంభంలోనే యోహాను ఈ సత్యాలను వ్రాశాడు. సారాంశంగా, యింతకు అతడు చెప్పబూనిందేమంటే, "ఆయనను సమీపించి గమనిస్తూ ఉండండి, ఎందుకంటె ఆయనయందు మీరు కనుగొనేది – ఒక మంచి మనిషి ప్రజలతో వ్యవహరించే దానికంటె మిన్నయైనది; దేవుని యొక్క మహిమనే మీరు ఆయనయందు తిలకించారు!" భూమిమీద ప్రభువైన యేసు చెప్పింది, చేసింది యావత్తు దేవుని మహిమను ప్రదర్శించాయి. యేసునందు, "శరీరం" సహితం "మహిమను" వెదజల్లింది.

ఒక వ్యాఖ్యాన కర్త ప్రశ్నను సూచించాడు. యోహాను సువార్తలో మహిమ అనేదాన్ని యింకను అధికంగా గ్రహించడానికి అది సహాయపడుతుందని నేను నమ్ముతాను.[3] అది మిగిలిన మూడు[4] సువార్త రచనల్లో కన్పిస్తుండగను, యోహాను రూపాంతరానికి

ప్రత్యక్షసాక్షియై ఉండగను, రూపాంతరపు సంఘటన యోహాను సువార్తలో ఎందుకు కన్పించదు అని అతడు అడిగాడు. "ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను; ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయెను" (మత్తయి 17:2) అనేది ఆయన మహిమకు పరిపూర్ణమైన ఉదాహరణగా కన్పించియుండేదే. మహిమను గూర్చి తక్కిన సువార్త రచనల కంటె ఎక్కువగా మాట్లాడే ఈ సువార్త రచనలో యోహాను ఎందుకు రూపాంతరాన్ని చేర్చలేదు? శరీరంలో నివసించిన యేసు జీవితమంతా దేవుని మహిమను బయలుపరచుతుందనే సత్యాన్ని యోహాను కేంద్రీకరించి చూపనుద్దేశించినందున అతడు దానిని ఉదహరింపలేకపోయి ఉండవచ్చు. ఒకవేళ యోహాను రూపాంతరాన్ని ఉదహరించి ఉన్నట్టయితే, తక్కిన సంభవాలు గుర్తింపబడకపోయి ఉండవచ్చు. రూపాంతరాన్ని గూర్చి పాఠకులు, "మనం కనుగొంటామని యోహాను చెప్పుతున్న మహిమ అదిగో"నని చెప్పి, యేసు యొక్క యితర పలుకులలో కార్యాలలో, ఆయన మన మధ్య నివసించి ఉండగా దేవుని మహిమ బహు తేటతెల్లంగా యేసు శరీరమందు కన్పించింది!

## ఆయన దేవుని బయలుపరచాడు

14వ వచనం చెప్పుకొన్న దానితో యోహాను యేసును గూర్చి యింకను కొన్ని విశేషాలను చేర్చి ప్రకటించాడు. బాప్తిస్మమిచ్చు యోహాను ఆయనను గూర్చి బహిరంగంగా ప్రచురించినదానిని అతడు యిలా రికార్డు చేశాడు: "... నా వెనుక వచ్చువాడు నా కంటె ప్రముఖుడు గనుక ఆయన నాకంటె ముందటివాడాయెననియు, నేను చెప్పినవాడు ఈయనే అనియు ఎలుగెత్తి చెప్పెను" (1:15). దేవుడు మోషే ద్వారా ధర్మశాస్త్రం యివ్వడం అద్భుతమైయున్నట్టుగా, కృపయు సత్యమును యేసునందు ప్రసాదింపబడినట్టు యోహాను చెప్పుతూ ఉన్నాడు. పాత నిబంధనలో కృప బహుగా కన్పిస్తుంది, మరియు ధర్మశాస్త్రం నిశ్చయంగా సత్యమైనదే. ఏదియెలాగున్నా, ధర్మశాస్త్రంవలన ఏది ఆరంభింపబడిందో లేక సూచింపబడిందో అది యేసునందు సంపూర్తి చేయబడి అందింపబడుతుంది! మనం ధర్మశాస్త్రాన్ని ట్రాన్సిస్టర్ రేడియో అనుకున్నట్టయితే, ప్రభువైన యేసును మనం – నిరాటంకంగా సంగీతాన్ని పుట్టించే దేవుని C. D. ప్లేయర్ అని అనుకుందాం. ధర్మశాస్త్రాన్ని చీకటిగానున్న గుహ కప్పు యొక్క లోపలి లేక అడుగు భాగంలో నల్లని మసిబొగ్గుతో గీయబడిన పటానికి లేక చిత్రానికి పోల్చినట్టయితే, స్పష్టమైన సిగ్నల్, చాలినంత ఎక్కువైన వెలుగు, ఏలాటి ఆటంకాలు లేని దేవుని డిజిటల్ టి. వి. వర్తమానానికి యేసు ప్రభువును పోల్చవచ్చు!

దేవుణ్ణి ఎవడు ఎన్నడును చూడలేదనే ప్రస్తావనతో యోహాను ఈ లేఖన భాగాన్ని ముగించుతున్నాడు. పాత నిబంధన కాలంలో మనుష్యులు దేవుని చూడ వెరచారు లేక భయపడ్డారు ఎందుకంటె ఆయన్ను చూస్తే చస్తామనే భీతి వారికుండేది. ఈ ప్రజలు దేవుని వర్తమానికులను (లేక దేవదూతలను) చూచియుండగా, వారు దేవుని చూచియుండలేదని యోహాను సూచించాడు. ఇందును బట్టి, ఆదినుండి ఉన్నవానిని, దేవుడైయున్నవానిని, "తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుని" (1:18) నజరేయుడగు

యేసు జీవితం ద్వారా దేవుని మనకు బయలుపరచ వచ్చినవానిని కనుగొనడం ఎక్కువ ఉద్రేకం కలిగించేదిగా ఉంటుంది! ఆయన చేసినట్టుగా దేవుని మనకు వివరించడానికి ఎన్నడును ఎవనికిని యోగ్యతలు లేవు.

## ముగింపు

దేవుని మహిమను కనుగొనాలనే ఉద్దేశంతో మనం యోహాను సువార్తలోనికి ప్రవేశించాం. మనం యేసును గమనించి, ఆలకిస్తుండగా, "శరీరంలో" "మహిమను" బయలుపరచుతూ "మహిమకు" నూతనమైన భావాన్ని ఆయన యిచ్చాడు. అప్పుడు, అనుదిన జీవిత అనుభవాలలోనికి యేసు "మహిమను" తెచ్చే విధానాన్ని తిలకించడం వలనను, జనులతో ముఖాముఖిగా కలిసికొనడంవలనను, సాధారణమైన ప్రజలచే, సాధారణమైన పరిస్థితులలో, సాధారణమైన స్థలాలలో "మహిమ" ఎలా ప్రదర్శింప బడగలదో మనం చూడ నారంభిస్తాం. సంతోషపరచే భావనకు గల ఈ యుగంలో – బహు భయభక్తులతో కూడిన ఆరాధనా అనుభవాలలోను, ఉజ్జీవం కలిగించే సభలలోను, బహు శక్తివంతమైన ప్రసంగాలలోను మాత్రమే "మహిమను" గూర్చి ఆలోచించేలా మనం శోధింపబడుతుండగా – తాను జరిగించిన ప్రతిదానిలో యేసు "మహిమను" కనుపరచినట్టు యోహాను మనకు జ్ఞాపకం చేస్తున్నాడు.

పదును/మొండి అన్నట్టు దైవికమైన దేవుడు/శరీరం అనేది తికమకగా ఉండవచ్చు, కాని యేసును మనం అర్థం చేసికొనడానికి అది చాల ముఖ్యమైయ్యింది. శరీరధారియైన వాక్యము మనలను రక్షించి దేవుని మహిమను మనకు బయలుపరచడానికి అవతరించాడు. యోహాను సువార్తలో మనం యింకా ముందుకు పోతూ ఉండగా, కేవలం నరమాత్రుని కంటె ఎంతో అధికంగా చూడబోతాం; దేవుని మహిమను మనం కనుగొంటాం!

---

సూచనలు

[1]Michael P. Green, *Illustrations for Biblical Preaching* (Grand Rapids, Mich.: Baker Book House, 1982), 48-49. [2]C. H. Dodd, *The Interpretation of the Fourth Gospel* (Cambridge: Cambridge University Press, 1958), 206. [3]Leon Morris, *Expository Reflections on the Gospel of John* (Grand Rapids, Mich.: Baker Book House, 1988), 17. [4]Matthew 17:1-8; Mark 9:2-8; Luke 9:28-36.